


# ఆ సమర్థుని ప్రేమయాత్ర

**- డి. చిరంజీవి**

"జానే కహాఁ గయే" ఆకాశవాణిలో 'ముఖేష్' కంఠం దీనంగా విన వస్తుంది.

కళ్ళనిండా నీళ్ళతో, బరువెక్కిన హృదయంతో, విరాశతో బట్టలు 'సూట్‌కేస్'లోకి సర్దుతూ ఉన్నాడు 'చిత్తరంజన్.

అందరూ 'చిత్తూ' అంటుంటారు. అందుకే జీవితంలో చిత్తు చిత్తుగా వోడిపోయాడు; అపుడెపుడో 'మాధురి' నుండి, నేటి 'నీరజ' వరకూ అన్నీ ఎదురు దెబ్బలు, అన్నీ అపజయాలు. హృదయం నలిగిపోయింది. బ్రతుకు విసిగి వేసారిపోయింది.

"ఏం బాబు త్వరగానే వస్తావుగా!" అన్న ఇంటిఓనర్ కేకకు ఈ లోకంలోపడి "ఆ" అని మాత్రం అన్నాడు.

కానీ, ఇక ఈ ఊరు, వీధి, ఈ ఇల్లు, ఎదుటి ఇల్లు, హోటల్, ఈ పుస్తకాల షాపు, ఈ పాత మనుషులను, చూసిన దృశ్యాలను, పరిసరాలను ఇంకెప్పుడు చూడలేక, చూడకూడదని దూరంగా, దూరంగా ఎవ్వరికీ చెప్పకుండానే వెళ్ళిపోతున్నాడని చిత్తుకి తప్ప ఎవరికి తెలుసు?

జీవితం ఎంత విచిత్రం.... ఏదో అనుకున్న చిత్తరంజన్ జీవితం పాపం ఇలా.... చివరకు గమ్యంలేని ప్రయాణం అయింది. అతని హృదయస్పందన, కాంక్ష, ఆవేదన ఎందరు మాత్రం అర్థం చేసుకోగలిగారు.

పాట అయిపోయింది. 'ట్రాన్సిస్టర్' ఆఫ్‌చేసి అది కూడా సూట్‌కేస్‌లో పెట్టుకున్నాడు.... ఒక్క నిట్టూర్పు.

పెట్టె తీసుకొని వీధిన పడ్డాడు. ఎవరో తరుముతున్నట్లు, బలవంతాన సాగనంపుతున్నట్లు. ఇదీ మనిషి విచిత్రనైజం....

రైలు చక్రాలు వేగంగా ముందుకు తిరుగుతున్నాయి!

చిత్తూ ఆలోచనలను గతంలోకి మళ్ళించాడు.

"ఏమేవ్‌.... మన చిత్తూగాడిని 'థర్డ్ ఫామ్' విశాఖలో చేర్పిస్తా" అంటున్నాడు నాన్న.

"వాడిని చూడకుండా నేను ఉండలేను కదా!" అమ్మ.

"ఆఁ ఇక్కడుంటే పూర్తిగా చెడిపోతాడు" నాన్న అనుమానం.

"నేను దిగులుతో చచ్చిపోతాను కదండి" అమ్మ భయం.

"అసలు నీ ప్రేమతోనే వాణ్ణి నువ్వు చెడగొడుతున్నావు" నాన్న తీర్పు.

"అడేమండీ తల్లికీ, తండ్రికీ లేదా" అమ్మ దెప్పిపొడుపు.

వీళ్ళు ఇంట్లో అలా వాదులాడుకుంటూ ఉంటే— అక్కడ అంటే నాయుడిగారి మామిడితోపులో మాధురితో చిత్తూ.... 'టూరింగ్‌హాల్'లో చూసిన పాత దేవదాస్ సినిమాను పాటలు, మాటలు అభినయం చేసి మరీ చెపుతున్నాడు.

ఆనందం నిండిన గుండెతో ఆ పదేళ్ళ మాధురి, తనకున్న మామిడికాయ తినే కోరికను బయటపెట్టింది, సుకుమారంగాను.

మామిడికాయేం ఖర్మ!.... స్వర్గాన్నించి అమృతాన్ని సైతం తీసుకురాగలడు చిత్తు. ఆ శక్తి ఎవరికి తెలియదు. వెంటనే 'పాతాళభైరవి'లో రామారావులాగా కంచె దాటుకుంటూ, పళ్ళు ముళ్ళతో చీరుకుంటున్నా చెట్టు ఎక్కాడు చిత్తూ.

ఇంతలో....

నాయుడి కేక, పట్టుకోవటం, మాధురి పరుగు, తన్నులు.... తీర్పు వచ్చేటప్పుడు.... "నాకేం తెలియదు. అంతా చిత్తూ చేసాడు" అన్న మాధురి మాటలు.

—పాపం చిత్తూకు పదమూడేండ్లలోనే మొదటి విరక్తి ఆడజాతిమీద.... పాపం....

విశాఖలో చిత్తరంజన్ చదువు ప్రారంభం అయింది. ఆడపిల్లల ద్వేషి.... ఎంతగా అంటే మొన్న 'సైన్స్ నోట్స్' అడిగిన

మీనాక్షిని తిట్టి. తన ఆదర్శం నిలుపుకున్నాడు రాత్రంతా అవకాశం జారిపోయిందని కుమిలి కుళ్ళి ఏడ్చాడు కూడా.

కాలం ఆగదు.... పరుగెడుతూనే ఉంది. ఋతువులకు ప్రకృతి మారినట్లు.... అబ్బాయి గారి మనోభావం మార్పులు చెందుతూ వచ్చింది.

అవి డిశంబర్ నెల చివరిరోజులు. ఇంకా రెండు రోజులకు. పట్టణాలున్న ప్రపంచం చేసుకొనే గొప్ప పండుగ రాబోతుంది.... ఆ రోజంటే చిత్తూకు భలే ఇష్టం.... క్రొత్త కొత్త కార్యక్రమాలు. అలవాట్లు. పద్ధతులు. నూతన సంవత్సరం మొదటిరోజున ప్రారంభిస్తారు.... అందరూ తమ తమ శ్రేయస్సులకు 'గ్రీటింగ్ కార్డ్స్' కోసం వియత్నాం సైనికుల్లాగా షాపులపైకి ఎగబడుతున్నారు.

ఆలోచించి. ఆలోచించి చివరకు చిత్తూ ఒక నిర్ణయానికి వచ్చాడు. గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు....

1. చిత్తూ గీసిన బొమ్మలను గీత చాలా మెచ్చుకుంటుంది.
2. గీత అన్నీ రికార్డులను చిత్తూ చేతనే పూర్తి చేయించుకుంటుంది.
3. "ఈ రోజు నా పుట్టినరోజు" అంటూ గీత ఒక న్యూట్రిన్ తనకిచ్చి తన కళ్ళలోకి ఒక్క క్షణం చూసింది.

ఈ మూడు కారణాలు చాలవా.... గీత నన్ను ప్రేమించటానికి.... అయినా 'ఐ లవ్ యూ' అని కౌగిలించుకోవటానికి ఇది కాలిఫోర్నియా కాదు. పదహారు అణాల, అచ్చ తెలుగింటి ఆడపడుచు.... తన ప్రేమను ఇంత కన్నా ఎలా బయట పెడుతుంది? చిత్తూ గుండె ఈ భావాలతో ఉప్పొంగిపోయింది. అది ఆకాశాన అంటింది.

షాప్‌లోకి వీరాభిమన్యుడిలా ప్రవేశించి మంచి బాపు. క్షేత్రయ్య కాంబినేషన్‌తో ఉన్న శృంగార నాయికి బొమ్మను కొన్నాడు....

పక్కింట్లోఉందిగా

"ఇవ్వాళ కోడికూర వండమ్మా!" అడిగాడు కొడుకు.

"డబ్బులు లేవురా" చెప్పిందితల్లి.

"డబ్బులెందుకమ్మా పక్కింటి వాళ్ళకోడి ఉందిగా సలహ ఇచ్చాడు ముద్దుల కొడుకు.

ఎం. శ్రీనివాసరెడ్డి
(మందమర్రి)

అంతకంటే రమ్యంగా 'ప్రేమతో నీ చిత్తూ' అని రాసాడు.

తరువాత— చెల్లెలి మానం. ప్రాణం గౌరవం కాపాడే నలుగురు అన్నలు దేహశుద్ధి చేశారు.... కాని హృదయాన్ని తాకలేక పోయారు....అది అసలు ఏ రకమైన ప్రేమో వక్రంగా చెప్పి తన్నులు తప్పించుకోవాలో కానీ తెలియలేదు స్వచ్ఛమైన ప్రేమకు. ఇది విన్న గీత ఎంతసేపు విరగబడి నవ్వేకుందో కూడా తెలియదు చిత్తూకు.

స్వర్గం నుండి జారిపడ్డ వాడిలాగ కుంటు కుంటూ రూమ్‌కు చేరుకున్నాడు.


రైలు ఆగి ఆలోచనలకు తెరపడింది.

భారంగా. బరువైన కళ్ళను ఒక్కసారి పైకి ఎత్తి చూశాడు. ఎదురుగా కూర్చున్న కళ్ళజోడు అమ్మాయి తననే. ఆరాధనగా చూస్తుంది.

అంటే నా గుండె స్పందన ఆమె గుండెను తాకిందా? అని అనుకున్నాడు.

ఆ చూపులో ఎన్నో భావాలు.

అందులో....నిన్ను. నీ అపార ప్రేమను. విశాల హృదయం. అన్నీ ఇంకా. ఇంకా అర్థంచేసుకున్నాను. ప్రియా! నిజంగా నీ లాంటి నిజమైన. నిలకడ ప్రేమ కోసం ఇన్నాళ్ళూ వెన్నెల్లో చకోరములా. ఎడారిలో లైలా గీతంలా. వరూధినిలా. శకుంతలగా.




వేలకొలది యేళ్ళు. జన్మలు నీ కోసం నా హృదయ కవాటాలు తెరచి నీహారికలా నిరీక్షిస్తున్నాను.... రా ప్రియా! నా హృదయంలో పొంగే ప్రేమామృతాన్ని చవిచూడవు అన్న భావాలను క్షణంలో వెయ్యోవంతు కాలంలో అర్థం చేసుకోగలిగాడు.... రసాత్మక హృదయం అంతే మరి....

భారంగా కళ్ళు వాల్చాడు....

అసలు ఆ అమ్మాయి చూస్తుంది తలమీద ఉన్న గడ్డి పరకలు అని మాత్రం తెలుసుకోలేదు.

గతం తరుముకు వస్తూనేఉంది.

ఎం.ఏ. రెండవ సంవత్సరం.... దీక్షగా చదువుకుంటున్నాడు....

"లోపలికి రావచ్చా" తీయని కంఠం. సుపరిచితమైనదే. ఎంతో కరుణరసం నిండిన కళ్ళతో తన జూనియర్ అరుణకు స్వాగతం చెప్పాడు.

"కూర్చోండి" చాలా ప్రేమతో.

"చాలా బోర్‌గా ఉంది" చాలా తీయగా అంది.

"నాకూ అంతే" వంతపాట.

ఇక్కడే....మగవాడు ఆడవాళ్ళ కాళ్ళకు 'పుట్‌బాల్'గా మారుతున్నాడు.... ఆ బేల కళ్ళ బొంద్రీ దాటి ఒక్క అంగుళం కూడా ప్రవరాఖ్యుడు సైతం దాటలేదు....

ఇద్దరూ బీచ్‌లో చాలా చనువుగా. ఆనందంగా. కులాసాగా. రాచుకుంటూ నవ్వుకుంటూ నడుస్తున్నారు.

సినిమాలు. శ్యాంబెనగల్. శరత్. రీగన్. యండమూరి రచనలు. ఆచార్య రజనీష్ అందరూ అయిపోయారు.... ఇద్దరి మధ్య నలిగిపోయారు.

"నాకు రొయ్య అంటే చాలా ఇష్టం" అరుణ.

చిత్తూ ట్రాన్స్‌లోకి పూర్తిగా వెళ్ళిపోయాడు.

క్షణంలో చేతిలో రెండు పొట్లాలతో ప్రత్యక్షం అయ్యాడు.

"రుచిగా ఉన్నాయికదూ" వాగరుస్తూ అరుణ.

ఆర్ద్రత నిండిన హృదయంతో మెల్లగా అన్నాడు.

"అరుణా! మన ఇద్దరి అభిప్రాయాలు ఒక్కటే కదూ"

"అవునూ" అరుణ సంధ్యా సూర్యుడ్ని చూస్తుంది.

"సినిమా. సాహిత్యం. ఆదర్శం. రంగూ రుచి"

"అవునూ. అవునూ" గట్టిగా అంది.

"మరి ప్రేమ" అన్నాడు నాలుగైదు సిని

మాలు అరుణతో కలిసిచూపిన చనువుతో.

"అదీ నిజమే!" చాలా ఈజీగా అంది.

"మన పెళ్ళి" ఆశతో కూడిన కళ్ళతో చిత్తు....

అంతే!

చివాలున, రివ్వున లేచింది. కళ్ళు ఎత్తుగా ఉన్నాయి. రుద్రశక్తిగా మారింది. కాళికా రూపం ఎత్తింది....

చిత్తు నిశ్చేష్టుడై చూస్తున్నాడు. బి.పి. పెరుగుతుంది.

మనలో అందంలో తేడావుంది. కులాలలో తేడావుంది. మతాలు తేడా, అంతస్తులు తేడా, స్నేహం, ప్రేమ, పెళ్ళి....చాలా దూరం.... ప్రేమఅనేది మన ఇద్దరికి సంబంధించి. కాని పెళ్ళిమాత్రం ఎందరికో సంబంధించినది. ఇంకా అంటుంది చిత్తూ మాత్రం అగాధము లోకి కూరుకుపోయాడు....

అతను చేసే ఆర్తనాధముకూడా వినకుండా చరచరా వెళ్ళి పోయింది.

ఒక్క కుదుపుకు కళ్ళు తెరిచాడు....

ఎదురుగా కళ్ళజోడుఅమ్మాయి చిరునవ్వు....

ఉలిక్కిపడ్డాడు.... ప్రతినవ్వుకు పెదాలకు ధైర్యచాలటం లేదు.

"కాస్త పేపర్ ఇస్తారా?" మధురమైన వీణ తంత్రులు.

రైలుచక్రాల దడ్‌దడా తప్ప వేరేదిమిగతా వాళ్ళకు వినపడనట్లే.... ఇంకా గడ్డిపరకచూసి నవ్వే ఆ అమ్మాయి చూపులు చిత్తుకి కూడా కనిపించవు.

భయంతో మళ్ళా కళ్ళుమూసుకున్నాడు.

"అసలు నువ్వు మగాడివా" అని ఒకసారి ఆకారం పష్టి, నైవేద్యం పష్టి" అనిమరొక సారి.... "ఉప్పుకారం తింటున్నావా లేదా?" అని ఇంకొకసారి అన్న పాలమనిలి భవానీలో శృంగార రసంచూసి, చలంగారిని మనస్సులో ఉంచుకొని చేయిపట్టుకున్నాడు.... అంతే!

చెంపచెళ్.... అరుపులు, ఏడ్పులు, తీర్పులు చివాట్లు.... ఇల్లుమారటం.... చివరకు వెయ్యి రూపాయలఅప్పు.

ఆ తరువాత తనపై తనకే అనుమానం వచ్చింది.

అద్దంలోచూసుకున్నాడు, చాలామందికన్నా బాగుంటాడు.... ఖర్మసిద్ధాంతం.... చిత్తూకు వయసుపెరుగుతోంది, ఆకాశం నక్షత్రాల్లా, తలలో తెల్లవెంట్రుకలు వెలుగుతున్నాయి చిత్తూ.... అనకుండా ఎవరన్నా చిత్తరంజనం గారు అంటే మండిపడతాడు వయస్సు మూడు పదులు దాటి నాలుగోపదికి సమీపంగాఉంది. పెళ్ళికాలేదు కనుక తాను యువకుడే.... ఆత్మ విశ్వాసం....

ప్రేమించి, తనకైతపించి సగల సీమలో తేలియాడించి ఓదార్చి, ఆవేదనలో అక్కున చేరే శ్రీశ్రీ పాటలోలాగా లాలించే అమృత మూర్తి కొరకు తన హృదయాన్ని "ఆర్ట్ ఫిల్మ్ వేస్తున్న సినిమాహాల్ టిక్కెట్ల బుకింగ్‌లా అలా తెరిచే ఉంచాడు.

మధ్యలో కారణం లేకుండా వీరేశలింగం గారిపై అభిమానంఎక్కువైంది. వారి ఆశయా లన్ను, ఎస్.ఎస్.సి. విద్యార్థిలా బట్టీపట్టి మరీ జీర్ణించుకున్నాడు, ఈ వయస్సులో పదిమంది పనిలేని వాళ్ళతో "ఆదర్శ సంఘం" కూడా స్థాపించాడు వీళ్ళపని అంతా స్త్రీ జాగృతి, విమోచన, పునర్వివాహము అని గొంతులు వాచేలా అరచి, గొంతు నొప్పికి బ్రాందీత్రాగి నిద్రపోతారు. కాని ఇదంతా మొన్ననే భర్త నుకోల్పోయిన నసేషన్ లోని ముగ్గురు పిల్లల తల్లిఅయిన నీరజ కోసం అని చిత్తూకు,ఆమె కూ తప్ప మరెవరికి తెలియదు.

"మీ సహాయం జన్మజన్మలకు తీరదు" అంది.

"మీలో దైవాన్నిచూస్తున్నాను" అని కాళ్ళపై పడేంత పనికూడా చేసింది.... తను అప్పు తీసుకొని ఆమెకు ఇచ్చినపుడు.

తను భోజనంచేసే టైమ్ లేకున్నా పిల్ల లను సకాలంలో బడికి చేర్చినపుడల్లా....ఇంకా కృతజ్ఞతాపదాలు వేలకువేలు, కాదు లక్షలకు లక్షలు.

ఇంకా ఆలస్యంలేదు చిత్తులో నిద్రపోయే ప్రేమ ఒక్కసారిగా మేల్కొంది. ఎందుటా కుల గలగల విని లేచి కూర్చునే జంతువులా అతనిలో ఇంతవరకు దోబోచులాడుతున్న యవ్వనం ఒక్కసారి లేచి వాళ్ల విరుచు కుండి.

నీరజకు నీడకావాలి .... తనకు తోడు కావాలి.

అందం, ఆదర్శం, అర్థం.... అన్నీ వుంటాయి

నా చర్మం వలిచి అయినామీకుపాదరక్షలు చేయించుతాను" అని నీరజ నోటివెంట వచ్చే క్షణం కోసం త్యాగాలు, కష్టాలు, అప్పులు, అపనిందలు, వేదన, విరహం అన్నీ అనుభ వించాడు....

"మంచి సినిమా మళ్ళామళ్ళా చూడలేం. మీరు రానక్కైతే నా మీద ఒట్టు" అని కన్యా శుల్కం సినిమాకు తీసుకువెళ్ళాడు.... ఎంతో ఆనందంగా చిత్రంలోని లోతును వివరిస్తున్నా డు....కానీ పిల్లలు, ఇంటి పరిస్థితి ఆందోళన ఆమె చిత్రంలో "ఇన్‌వాల్వ్" కాలేకపోయింది

అనుకున్న రోజురానే వచ్చింది. "సింహా చలం"లో దేవుని ముందు ప్రమాణంచేసి....

### కళ్ళుకనబడటం లేదా?

"ఏమయ్యా! కళ్ళు కనబడటంలా?

కోపంగా అడిగింది విజయ సైకిలుమీద తనని రాసుకుంటూ పోతున్న వ్యక్తిని

"అయ్యో! ఎందుకు కనబడటం లేదు! మీ కళ్ళు చాలా అందంగాఉంటే నూ" అన్నాడా తుంటరి.

చామర్తి సాయిగంగాధర్

(విజయవాడ)


## లక్ష రూపాయల బహుమతులు గెలుచుకోండి

ఎంట్రీ ఫీజు లేదు.

| | | |
|---|---|---|
| 20 | 13 | 18 |
| 15 | 17 | 19 |
| 16 | 21 | 14 |

మొదటి బహుమతి: రాజదూత్ మోటార్ సైకిల్ లేక రూ. 10వేల నగదు బహుమతి.

కన్సోలేషన్ బహుమతులు: రూ. 960లువిలువచేసే లేటెస్ట్ జపాన్ మోడల్ సోనీ టు ఇన్ వన్.

మీ గొలుసుకట్టు పద్ధతిన రూ. 260లకే లభిస్తుంది. 14 నుంచి 22 వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా, వాలుగా ఎటుకూడినా 54 వచ్చేలా ఉపయోగించాలి. ఒకసారి వాడిన అంకె మళ్ళీ వాడకూడదు. 15 రోజుల్లో మీ ఎంట్రీలను పంపండి.

| | | |
|---|---|---|
| | | 19 |
| | 18 | |
| 17 | | |

M E C A D O   E N T E R P R I S E S (MMH)

Village: Gokhulpur, P.O. Gokhulpuri, Delhi-110094.



## సూర్యదేవర రామమోహనరావు సీరియల్

## త్వరలో ప్రారంభం!

విషయం బయట పెట్టాడు. గొప్ప ధీమాతో ఎదురుచూస్తున్నాడు. నీరజ చలించలేదు. కాస్త ఊపిరి పీల్చుకొని.... ఇలా అంది "చిత్తరంజన్ గారు, నన్ను మన్నించండి. మనిద్దరిమధ్య మంచి స్నేహంఉంది, అవగాహన, చదువు ఆప్యాయత ఉన్నాయి.... మరి పెళ్ళి ఎందుకు? నాలో ఏ కోర్కె మిగలలేదు. అన్నీ పోయిన వారితో హరించుకపోయాయి. మీలో నేను, అన్నను, తండ్రిని, దైవాన్ని.... త్యాగాన్ని చూస్తున్నాను. అలాంటి పవిత్రభావానిని. మలినం అంటనీయవద్దు. సంఘంలో వేలెత్తి చూపించు కోవద్దు" అని కన్నీరు కార్చింది. ఆ కన్నీరు చిత్తూగారి చెప్పులను సైతం అధిగమించి కాళ్ళను అభిషేకం చేసింది.

ఒడ్డుకు చేరుస్తుందన్న ఒక్క ఆధారం పోయింది. నదిలో ఒంటరిగా నిస్సహాయకునిగా మునిగి పోతున్నాడు. గుండెపగిలేంత కేక పైకి వచ్చింది. రక్తంచల్లబడింది.

కళ్ళవెంట జలజల నీళ్ళుకారాయి.

నవ్వుతున్న అమ్మాయిలో ఒక్కక్షణం మార్పు.

క్రింది పెదవిని నవ్వురాకుండా అదిమి పట్టుకుంది.

రైలు పరుగెడుతూనే ఉంది.

పరిచయాలు, మర్యాదలు, టీలు, చిరునామాలు, వృత్తులు, లాభాలు.... గోలగోలగా ఉంది కంపార్ట్‌మెంట్.

రైలు ఆగినట్లుంది స్టేషన్ చాలా ఖాళీగా ఉంది. అమ్మాయి, కళ్ళజోడు క్రిందకు దిగాయి.... యధాలాపంగా చిరునామా గుర్తు చేసుకుంటూ చిత్తూకూడా దిగాడు. కళ్ళజోడు మరొక్కసారి వెనక్కి చూసింది. మళ్ళా కొంచెం దూరం వెళ్ళాక హృదయం మళ్ళీ నిద్రలేస్తుంది. "లైన్ మార్చటానికి ఇంజన్" చక్రాలు వెనక్కి తిరుగుతున్నాయి. ఉత్తరంగా ఒక మెరుపు మెరిసింది. కళ్ళజోడు మళ్ళా వెనక్కి తిరిగింది. లీలగా ఆకారం.... ఆ దిశగా చిత్తరంజన్ నడక వేగం పెంచాడు. కానీ ఇంకా తలమీద గడ్డిపోచను తలచుకొని ఆ అమ్మాయి పెద్దగా, పెద్దగా నవ్వుతుంది. చీకటిలో కల్సిపోయింది కానీ ఆ నవ్వు మాత్రం గాలిలో తేలుతుంటూ శృంగారంగా వచ్చి చిత్తుహృదయాన్ని తాకుతుంది.... మళ్ళా క్రొత్త రాగం పలుకుతుంది.

"పాత బాటలు కనిపించకుండా చెరిగిపోయిన చోట, కొత్త బాటలు కొత్త అందాలు చిందిస్తూ బాహిరిల్లు తున్నాయి."

—గీతాంజలి

## సీరియల్స్‌పై పాఠకుల బ్యాలెట్

### పాఠకుల బ్యాలెట్ కూపన్

-----------------------------

నచ్చిన సీరియల్ : -----------------------------

-----------------------------

-----------------------------

-----------------------------

-----------------------------

-----------------------------